Notice is hereby given to the **PUBLIC IN GENERAL** and in particular to the Borrower(s) and Guarantor(s) indicated in **COLUMN (A)** that the below described immovable property(ies) described in **COLUMN (C)** Mortgaged / Charged to the secured creditor the **POSSESSION** of which has been taken as described in **COLUMN (D)** by the **Authorized Officer** of Housing **CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED** Secured Creditor, will be sold on **"As is Where is", "As is what is"** and **"Whatever there is"** as per details mentioned below :- Notice is hereby given to Borrower / Mortgagor(s) / legal heir, legal representatives **(Whether Known or unknown),** executor(s), administrator(s), successor(s) & assign(s) of the respective Borrower(s) / Mortgagor(s) (Since deceased) as the case may be indicated in **COLUMN (A)** U/s. **9(1)** of the Security Interest (Enforcement) Rules 2002. For detailed terms & conditions of the sale, please refer to the link provided in **CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED** secured Creditior's website i.e. **https://www.cholamandalam.com & www.auctionfocus.in**

Sr. No.	[A] Loan Account No. / Names Of Borrower(s) / Mortgager(s) / Gaurantor(s)	[B] O/S. Dues to be recovered (Secured Debts)	[C] Description of the Immovable Property / Secured Asset	[D] Type of Possession	[E & F] Reserve Price (In Rs.)	Earnest Money Deposit (In Rs.)	[G] Date of Auction & Time
1	**Loan A/c. No(s). : HL23HBD000110733 1. Mr/Ms. Harika Akkapeddi 2. Mr/Ms. Akkapeddi Sudha 3. Mr/Ms. Akkipeddi Rammohanrao Add For Sr. No. 1, 2 & 3** : Flat.no.303 Jaya Towers Road No 3, Sai Baba Temple Alkapuri, Near Sai Baba Temple Alkapuri, K.V. Rangareddy, Telangana - 500035 **Add For Sr. No. 1, 2 & 3** : Flat No. 26, Fifth Floor, H. no. 13-134/5, Plot No. 42 And 43, Bhagyanagar Colony, Shadnagar, Rangareddy, "Keerthi Plaza", Farooqnagar Village, Farooqnagar Mandal, Rangareddy District, Telangana, 509216	**Rs. 22,35,719/- (Rupees Twenty Two lakh Thirty Five Thousand Seven Hundred Nineteen Only) as on 13-04-2026**	All that the RCC constructed house Building No.13-134/5, on Plot bearing No.42 and 43, on Flat No.26, (5th Floor), undivided share of 24.4 Square yards, with RCC Construction plinth area 1120.0 Sq.Fts, in Sy.No.180/A, Situated at "KEERTHI APARTMENT" "BHAGYANAGAR COLONY" Farooqnagar (Shadnagar) Village Shivar, Shadnagar Municipality, Farooqnagar Mandal, Ranga Reddy District, T.S. Under jurisdiction of Sub-Registrar FAROOQNAGAR and District Registrar Ranga Reddy and bounded as follows NORTH SOUTH EAST WEST. Flat No.23 Open to Sky Corridor, Lift & Staircase Open Sky in Witness Whereof The Mortgagor/S have set their hand this day, month anal year mentioned above.	CONSTRUCTIVE POSSESSION	**Rs. 31,24,800/- (Rupees Thirty One lakh Twenty Four Thousand Eight Hundred Only)**	**Rs. 3,12,480/- (Rupees Three lakh Twelve Thousand Four Hundred Eighty Only)**	**30-09-2026 from 02.00 P.M. to 04.00 P.M. (with automated extensions of 5 minutes each in terms of the Tender Document),**
2	**Loan A/c. No(s). : HL25MLA000150955 1. Mr/Ms. Ramavath Suresh Naik 2. Mr/Ms. Ramavath Bodya Naik 3. Mr/Ms. Bandavatu Swati Add For Sr. No. 1, 2 & 3** : H No. 5-56 Shatavahana Nagar, Jb Hiles Nagar Kondamallepalli, Near Gramapanchayath, Nalgonda, Telangana - 508243 **Add For Sr. No. 1, 2 & 3** : Plot No. 85, G.p 87/D, 87/A-4, 87/A-1, 87/A-2, 87/A-3, 87/B/2, And 87/C-1, Kondamallepally, Kondamallepally, Kondamallepally, Nalgonda, 508243	**Rs. 39,24,564/- (Rupees Thirty Nine lakh Twenty Four Thousand Five Hundred Sixty Four Only) as on 13-04-2026**	All that the residential House site bearing Plot No.85, Block No.04, In Survey No.87/^D, 87/^A/4 87/^A/1 87/^A/2 87/^A/3 87 87/^B/2 87^C/1, to an extent 252.77Sq.Yards., PLakhse Situated at Kondamallepalli Village & Mandal Nalgonda District. Document No.6990 of 2024 Under SRO. Devarakonda and bounded as follows: **East:** Plot No.84 **West:** 25Feet Wide Internal Road **North:** 30Feet Internal Road **South:** Plot No.86.	CONSTRUCTIVE POSSESSION	**Rs. 66,86,546/- (Rupees Sixty Six lakh Eighty Six Thousand Five Hundred Forty Six Only)**	**Rs. 6,68,654.60/- (Rupees Six lakh Sixty Eight Thousand Six Hundred Fifty Four and Sixty Paise)**	**30-09-2026 from 02.00 P.M. to 04.00 P.M. (with automated extensions of 5 minutes each in terms of the Tender Document),**
3	**Loan A/c. No(s). : HL10AON000028481 & HL11AON000063097 1. Mr/Ms. Padmaleela Cheemarla 2. Mr/Ms. Suresh Cheemarla Add For Sr. No. 1 & 2** : Hbo 7-561/1/A, Mahankali Nagar, Ibrahimpatnam, Ranga Reddy, Ambedkar Statue, Ibrahimpatnam, Telangana - 501506 **Add For Sr. No. 1 & 2** : Open Plakhse, 40 Sq Yards And Open Plot No:1 East Part Admeasuring Area 226 Sq Yards, Total Admeasuring 266 Sq Yards, Sy No: 1422 ,Khalsa Ibrahimpatnam Vi,Mandal,Rr Dist Ambedkar Statue Ibrahimpatnam 501506.	**Rs. 30,77,335/- (Rupees Thirty Lakh Seventy Seven Thousand Three Hundred Thirty Five Only) as on 10-02-2026**	All that The Open PLakhse Admeasuring Area of 40. Sqyds, Plot No. 1 East Part, Admeasuring Area of 226 Sqyds, Total Area 226 Sqyds, in Sy.No 1422, Situated at Khalsa Ibrahimpatanam Village, Ibrahimpatanam Mandal, Ranga Reddy dist Telengana. And the same Property was Constructed with RCC Ground Floor Pinth Area 950 sqfts, was bounded by ; **East** : 20 feet wide Road **West :** Plot no 1 west part **North :** Neighbours Land, **South :** 25 feet wide Road In Witness of the DEPOSITOR have set her/ His Hand this day, month and year mentioned above.	CONSTRUCTIVE POSSESSION	**Rs. 40,18,572/- (Rupees Forty lakh Eighteen Thousand Five Hundred Seventy Two Only)**	**Rs. 4,01,857.20/- (Rupees Four lakh One Thousand Eight Hundred Fifty Seven and Twenty Paise)**	**30-09-2026 from 02.00 P.M. to 04.00 P.M. (with automated extensions of 5 minutes each in terms of the Tender Document),**

INSPECTION DATE & TIME : 28.09.2026 BETWEEN 11.00 a. m. to 4.00 p. m. | **MINIMUM BID INCREMENT AMOUNT : Rs. 10,000/-**

LAST DT. OF SUBMISSION OF BID / EMD / REQUEST LETTER FOR PARTICIPATION : 29.09.2026 before 05.00 p. m.

***Together with further interest as applicable in terms of loan agreement with, incidental expenses, costs, charges etc. Incurred up to the date of payment and / or realisation thereof.**

For any assistance related to inspection of the property, or for obtaining the Bid document and for any other queries, please get in touch with **1. Nukala Saidulu, Mobile Number : 9000127308 & Email : nukalasaidulu@chola1.murugappa.com, 2. D V Ranjith Kumar, Mobile Number : 9703657000 & Email : ranjeethkdv@chola.murugappa.com**official of **CHOLAMANDALAM INVESTMENT & FINANCE COMPANY LIMITED** to the best of Knowledge and information of the Authorized Officer of **CHOLAMANDALAM INVESTMENT & FINANCE COMPANY LIMITED** there are no encumbrances in respect of the above immovable properties / secured Assets.

Date : 08.09.2026
Place : Ranga Reddy, Nalgonda, Telangana

Sd/-
AUTHORIZED OFFICER,
For **CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED**

Chola Enter a better life

CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED

Corporate Office : Chola Crest, C54 & 55, Super B-4, Thiru Vi Ka Industrial Estate, Guindy, Chennai - 600032, T.N.

E-AUCTION SALE NOTICE (Sale Through e-bidding Only)

SALE NOTICE OF IMMOVABLE SECURED ASSETS ISSUED UNDER RULE 8(6) AND 9(1) OF THE SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002.

Notice is hereby given to the **PUBLIC IN GENERAL** and in particular to the Borrower(s) and Guarantor(s) indicated in **COLUMN (A)** that the below described immovable property(ies) described in **COLUMN (C)** Mortgaged / Charged to the secured creditor the **POSSESSION** of which has been taken as described in **COLUMN (D)** by the **Authorized Officer** of Housing **CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED** Secured Creditor, will be sold on **"As is Where is", "As is what is"** and **"Whatever there is"** as per details mentioned below :- Notice is hereby given to Borrower / Mortgagor(s) / legal heir, legal representatives **(Whether Known or unknown),** executor(s), administrator(s), successor(s) & assign(s) of the respective Borrower(s) / Mortgagor(s) (Since deceased) as the case may be indicated in **COLUMN (A)** U/s. **8(6)** of the Security Interest (Enforcement) Rules 2002. For detailed terms & conditions of the sale, please refer to the link provided in **CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED** secured Creditior's website i.e. **https://www.cholamandalam.com & www.auctionfocus.in**

Sr. No.	[A] Loan Account No. / Names Of Borrower(s) / Mortgager(s) / Gaurantor(s)	[B] O/S. Dues to be recovered (Secured Debts)	[C] Description of the Immovable Property / Secured Asset	[D] Type of Possession	[E & F] Reserve Price (In Rs.)	Earnest Money Deposit (In Rs.)	[G] Date of Auction & Time
1	**Loan A/c. No(s). : HL04ULY000020503 1. Mr/Ms. Srimannanarayana Murthy Kota 2. Mr/Ms. Madhavi Kota Add For Sr. No. 1 & 2** : 17-128/8, Srinivasa Takis Road, Main Road, Sathupalle, Telangana 507303 **Add For Sr. No. 1 & 2** : Ayyagaripeta Sathupally, Khammam Opp Water Tank Sathupalle 507303	**Rs. 25,63,093/- (Rupees Twenty Five lakh Sixty Three Thousand Ninety Three Only) as on 20-04-2023**	All That The Rcc Building Bearing H.no. 5-241 In An Extent 242 Sq.yards Out Of In Sy.no.n107, 108 Located At Ayyagaripeta Revenue Village, Sathupalli Municipality, Sathupalli Mandal, Khammam District, Sub Registrar Sathupalli, Sathupalli Mandala Parishad Is Bounded By :- **East By :** Site Of Moddu Seetharamaih – 29.5 Feet **West By** : Site Of Challapalli Venkateswara Rao – 61.4 Feet **North By :** Municipality Road – 40.5 Feet **South By :** Municipality Road – 61.3 Feet	CONSTRUCTIVE POSSESSION	**Rs. 48,38,084/- (Rupees Forty Eight lakh Thirty Eight Thousand Eighty Four Only)**	**Rs. 4,83,808.40/- (Rupees Four lakh Eighty Three Thousand Eight Hundred Eight and Forty Paise)**	**16-10-2026 from 02.00 P.M. to 04.00 P.M. (with automated extensions of 5 minutes each in terms of the Tender Document),**
2	**Loan A/c. No(s). : HL10WGL000042367 1. Mr/Ms. Krishna Murthy Vennampalli 2. Mr/Ms. Padma Vennampalli Add For Sr. No. 1 & 2** : H No 2-379 Rajiv Nagar, Andhra Pradesh, Bhupalapalli, Telangana - 506169 **Add For Sr. No. 1 & 2** : Sy No 315/I/9 H No 2-379 Rajiv Nagar Bhupalpally Jayashankar Telangana Near By Rajiv Gandhi Statue Bhupalapalli 506169	**Rs. 24,67,785/- (Rupees Twenty Four lakh Sixty Seven Thousand Seven Hundred Eighty Five Only) as on 24-03-2026**	Open plot in survey no. 315/1/9, Bhupalapally Municipality to an extent of 256.00 sq. Yards 214.06 sq. Meters of situated at in the limits of Bhupalapally city & District Revenue and Registration Sub- Registration Warangal fort, District Warangal and bounded by : **East –** House of vennampalli srinivas **West –** House of Guddeti sujatha **North –** House of Laxman **South –** G.P Road	CONSTRUCTIVE POSSESSION	**Rs. 68,98,464/- (Rupees Sixty Eight lakh Ninety Eight Thousand Four Hundred Sixty Four Only)**	**Rs. 6,89,846.40/- (Rupees Six lakh Eighty Nine Thousand Eight Hundred Forty Six and Forty Paise)**	**16-10-2026 from 02.00 P.M. to 04.00 P.M. (with automated extensions of 5 minutes each in terms of the Tender Document),**
3	**Loan A/c. No(s). : HL05SDD000054620 1. Mr/Ms. Vishnuvardhan Reddy Paathadoddi 2. Mr/Ms. Anitha Paathadoddi Add For Sr. No. 1 & 2** : H.no 1-56 Siddapur Rural,Sadhashivapeta Mandal Medak Andrapradesh, Chavadi Ganesh Katta, Sadasivpet, Telangana - 502291 **Add For Sr. No. 1 & 2** : Residential Door No 3-98 Sy No 277/A1 That The Total Ademeasuring Area Extent 288 Sq Yards, Or 240.80 Sq Metrs, Admeasuring Built Up Area Is 1176 Sq Feets Or 130.6 Sq ,Open Area Is To Be 1416.6 Sq Feets Or 157.4 Sq Yards,Situated Situated At Siddapur Rural,Sadasivapet,Sangareddy Siddapur Near Krishna Mandir Sadasivpet 502291.	**Rs. 31,70,400/- (Rupees Thirty One lakh Seventy Thousand Four Hundred Only) as on 19-06-2026**	All that the Residential House bearing Door No 3-98, Sy No. 277/A1, That the total admeasuring area extant is 288.00 Sq.Yards,or 2592 Sq Feets or 240.80 Sq Neters. Out of admeasuring that is built up area is 1176 Sq Feets or 130.6 Sq Yards or 109.0 Sq Meters. Roof covered with RCC. Along with open area is to be 1416.6 Sq Feets. Or 157.4 sq Yards or 131.5507 Sq Meters. Sutuated at Ward No 03. At Siddapur (Rural). Sadasivpet Municipality Town Limits. Sangareddy Dist., and Regn. Sub Dist. Sadasivpet, Dist. Sangareddy, Regn. Dist. Medak at Sangareddy., and bounded by:- NORTH SOUTH EAST WEST Open Plot M.D Fayaz. 30'.00"" Wide Road. 30'.00"" Wide Road. Open Plot Of Vendor	CONSTRUCTIVE POSSESSION	**Rs. 63,14,400/- (Rupees Sixty Three lakh Fourteen Thousand Four Hundred Only)**	**Rs. 6,31,440/- (Rupees Six lakh Thirty One Thousand Four Hundred Forty Only)**	**16-10-2026 from 02.00 P.M. to 04.00 P.M. (with automated extensions of 5 minutes each in terms of the Tender Document),**

INSPECTION DATE & TIME : 14.10.2026 BETWEEN 11.00 a. m. to 4.00 p. m. | **MINIMUM BID INCREMENT AMOUNT : Rs. 10,000/-**

LAST DT. OF SUBMISSION OF BID / EMD / REQUEST LETTER FOR PARTICIPATION : 15.10.2026 before 05.00 p. m.

***Together with further interest as applicable in terms of loan agreement with, incidental expenses, costs, charges etc. Incurred up to the date of payment and / or realisation thereof.**

For any assistance related to inspection of the property, or for obtaining the Bid document and for any other queries, please get in touch with **1. Hari Bhushan, Mobile Number : 9666074700 & Email : banothuhb@chola1.murugappa.com, 2. Dushyanth, Mobile Number : 9912181031 & Email : dushyantht@chola.murugappa.com, 3. MOHD IMRAN, Mobile Number : 9640992929 & Email : mohammedimrana@chola.murugappa.com, 4. Vikram Reddy, Mobile Number : 9291506151 & Email : vikramre@chola.murugappa.com** official of **CHOLAMANDALAM INVESTMENT & FINANCE COMPANY LIMITED** to the best of Knowledge and information of the Authorized Officer of **CHOLAMANDALAM INVESTMENT & FINANCE COMPANY LIMITED** there are no encumbrances in respect of the above immovable properties / secured Assets.

Date : 08.09.2026
Place : Khammam, Warangal, Sangareddy, Telangana

Sd/-
AUTHORIZED OFFICER,
For **CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED**

నిమ్స్ ఆసుపత్రిలో నర్సారెడ్డిని పరామర్శించిన పీసీసీ చీఫ్ మహేష్

ఆయనతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, ఆంధ్రప్రభ పొలిటికల్ బ్యూరో:నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట మాజీ డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డిని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఇతర ముఖ్య నాయకులు పరామర్శించారు. ఉదయం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తల దాడిలో తూంకుంట నర్సారెడ్డి తీవ్రంగా గాయపడటంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈసందర్భంగా నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న పీసీసీ చీఫ్, మంత్రులు మరియు నాయకులు.. ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, అవసరమైన వైద్య చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. తూంకుంట నర్సారెడ్డి పార్టీగా అండగా ఉంటుందని, ఆయన త్వరగా కోలుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు.

పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువు పొడిగింపు

హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైం బ్యూరో: పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది. ఈక్రమంలో ఈనెల 16 సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించినట్లు పోలీసు నియామక మండలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 7,437 పోస్టుల భర్తీకి జులై 29న నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే. ఈ నోటిఫికేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్ సివిల్(3,697) ఏఆర్(1,052), పోలీస్ కానిస్టేబుల్ (ఎస్ఏఆర్ పీఏఎల్ మెన్) 24, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్(1,380), ఫైర్ ఫైటర్(751), జైలు వార్డర్(208) పోస్టులను ప్రకటించారు. కాగా నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 9న చివరి తేదీగా పేర్కొన్నారు. తాజాగా ఈ గడువును సెప్టెంబరు 16 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పోలీసు ఉద్యోగాలకు ఇప్పటివరకు 3,38,336 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా.. 2,88,530 మంది అభ్యర్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లినట్లు టీఎస్ఎల్ఆర్బీ తెలిపింది. అభ్యర్థుల ఆధార్ వెరిఫికేషన్ కూడా 95 శాతానికి పైగా పూర్తయిందని పేర్కొంది. చివరి నిమిషంలో దరఖాస్తు చేస్తే సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, అభ్యర్థులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సూచించింది.

ఇన్‌సర్వీస్ టీచర్ల టెట్‌కు 89 శాతం హాజరు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రవ్యాప్తంగా ఇన్-సర్వీస్ టీచర్స్-2026 తొలిరోజు 89 శాతం మంది హాజరయ్యారు. మొత్తం 21,038 మంది అభ్యర్థులకుగానూ 18,723 మంది పరీక్షకు హాజరైనట్లు ఎస్సీఈఆర్టీఈ డైరెక్టర్ రమేష్ తెలిపారు. ఉదయం జరిగిన పేపర్-1 పరీక్షకు 82.86 శాతం, మధ్యాహ్నం జరిగిన పేపర్-2 పరీక్షకు అత్యధికంగా 91.42 శాతం మంది హాజరయ్యారు. ఉదయం 22 కేంద్రాల్లో, మధ్యాహ్నం 41 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 9న తదుపరి పరీక్ష కేవలం మధ్యాహ్నం సెషన్‌లోనే జరగనుంది. 8 జిల్లాల్లోని 14 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1:50 గంటల తర్వాత పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.

జపాన్ విద్యా విధానం అద్భుతం.. మన దగ్గరా అమలు చేద్దాం!

విద్యాశాఖ ఉన్నతాధికారుల బృందం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: విద్యార్థిని కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో జపాన్ విద్యావ్యవస్థ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలంగాణ విద్యాశాఖ ఉన్నతాధికారుల బృందం కొనియాడింది. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ నేతృత్వంలోని 40 మంది సభ్యుల ప్రతినిధి బృందం ఇటీవల జపాన్‌లో పర్యటించి అక్కడి విద్యా సంస్కరణలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ పర్యటనలో భాగంగా జపాన్ అంతర్జాతీయ సహకార కేంద్రం అధికారులతో భేటీ అయిన బృందం.. అక్కడి పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులను అధ్యయనం చేసింది. ముఖ్యంగా విద్యార్థులు స్వయంగా తరగతి గదులను శుభ్రం చేసుకోవడం ద్వారా బాధ్యతను పెంచుకోవడం, ఉపాధ్యాయులు సమష్టిగా పాఠాలను రూపొందించే లెసన్ స్టడీ విధానం అధికారులను విశేషంగా ఆకట్టుకుంది.

ఛీటింగ్ కేసులో విచారణకు నందన

- ఇబ్రహీంపట్నం రాణాకు హాజరైన యూట్యూబర్
- 16న మరోసారి విచారణకు రావాలని పోలీసుల నోటీసు

ఇబ్రహీంపట్నం(ఏపీ),ఆంధ్రప్రభ: లండన్‌లో ఉద్యోగాలు, స్పాన్సర్ షిప్‌లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసినట్లు నమోదైన కేసులో నిందితురాలు, యూట్యూబర్ రమానందన మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన ఆమెకు సోమవారం పోలీసులు నోటీసులు జారీ చేయగా, న్యాయ వాదులతో కలిసి విచారణకు హాజరయ్యారు. సుమారు మూడు గంటల పాటు విచారించిన పోలీసులు డెస్టినీ కన్సల్టెన్సీ కార్యకలాపాలు, విదేశీ ఉద్యోగాల పేరుతో ఎంతమంది నుంచి డబ్బులు వసూలు చేశారనే అంశాలపై ప్రశ్నించారు. అయితే ఈ వ్యవహారమంతా తన భర్త మధుకర్ చూసుకునేవాడని, తనకు పూర్తి వివరాలు తెలియవని రమానందన చెప్పినట్లు సమాచారం. విచారణలో పలు కీలక ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రాకపోవడంతో ఆమె భర్త మధుకర్‌ను కూడా విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రమానందనను ఈ నెల 16న మరోసారి విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చినట్లు సీఐ ఎ. సుబ్రహ్మణ్యం తెలిపారు. విచారణ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద మీడియా ప్రతినిధులు, న్యాయవాదులు, పోలీసుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితిని సీఐ సర్దిచెప్పారు.

ఇందిరమ్మ టవర్స్ ధరావతు వాపస్

- ఏ అకౌంట్ నుంచి చెల్లిస్తే తిరిగి దానికే చెల్లింపు
- ఆ నియోజకవర్గాల్లో దరఖాస్తునకు రేపే ఆఖరు తేదీ
- హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి.గౌతం

హైదరాబాద్,ఆంధ్రప్రభ:ఇందిరమ్మఇండ్లు టవర్స్ పథకంలో దరఖాస్తుదారులు చెల్లించిన ధరావతు తిరిగి చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. హైదరాబాద్ క్యూర్ పరిధిలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో ఇండ్ల కోసం డిమాండ్ సర్వే ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు సమయంలో ధరావతు (ఇఎండి) గా పదివేల రూపాయలను స్వీకరించారు. మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణతో పాటు ఇఎండి మొత్తాన్ని కూడా పూర్తిగా ఆన్ లైన్ లోనే తీసుకున్నారు. ఈ ఇండ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ పూర్తి అయినందున, లాటరీలో ఎంపిక కాని దరఖాస్తు దారులకు ఇఎండి మొత్తాన్ని తిరిగి చెల్లిస్తున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. దరఖాస్తు దారులు తాము ఏ అక్కౌంట్ నుంచి ఈ మొత్తాన్ని చెల్లించారో అదే అక్కౌంట్‌కు జమ చేస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఎటువంటి దరఖాస్తులను సమర్పించాల్సిన అవసరం లేదని, వారం రోజుల్లోగా ఈ చెల్లింపుల ప్రక్రియ పూర్తి అవుతుందని వెల్లడించారు.అయితే కొంత మంది దరఖాస్తు దారులు, తాము ఆయా మీ సేవా కేంద్రాల్లో నగదు ద్వారా చెల్లించామని, లేదా ఇతరుల అక్కౌంట్ నుంచి చెల్లించామని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. ఇలా చెల్లించిన వారికి ఈ ధరావతు మొత్తం వారికే జమ అయ్యేలా చూడటానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్సైట్ ద్వారా ఈ నెల 10 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షం లో ఏ అకౌంట్ ద్వారా చెల్లింపు జరిగిందో, అదే అకౌంట్ కు తిరిగి జమ అవుతుందని తెలిపారు.

కొనసాగుతున్న వెరిఫికేషన్ ప్రక్రియ...కార్యాలయాల చుట్టూ తిరగవద్దు

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో లాటరీ ద్వారా ఎంపికైన వారి వివరాల పరిశీలన కొనసాగుతు న్నదనీ, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి మరికొన్ని రోజుల సమయం పడుతుందని వైస్ చైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత అర్హులైన వారికి ఇండ్ల కేటాయింపు పత్రాలను (అలాట్మెంట్ లెటర్) అందచేస్తామన్నారు. ప్రతిపాదించిన 7340 ఇండ్లకు వెయిటింగ్ లిస్ట్ తో కలిపి సుమారు 10 వేల మందిని లాటరీ ద్వారా ఎంపికచేసినసంగతి తెలిసిందే. వారు సమర్పించిన వివరాల్లోని వాస్తవికతను క్షేత్రస్థాయిలో నిర్ధారించుకోడానికే వెరిఫికేషన్ ప్రక్రియ చేపడుతున్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ తరువాత ఈ పథకం కింద లబ్దిదారులు చెల్లించాల్సిన మొత్తాన్ని ఏ విధంగా, ఏ ఖాతాలో చెల్లించాలన్న దానిని అలాట్మెంట్ లెటర్‌లో పొందుపరుస్తామన్నారు. వెరి ఫికేషన్ ప్రక్రియకు లాటరీలో ఎంపికైన వారు సహకరిం చాలని వైస్ చైర్మన్ కోరారు.

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా తొలుత 16 నియోజకవర్గాల నుంచి దరఖాస్తులను స్వీకరించి, లాటరీ ద్వారా ఇండ్లకేటాయింపు ప్రక్రియను కూడా పూర్తి చేయగా, మరో 4 నియోజకవర్గాల్లో ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. చాంద్రా యణగుట్ట, ఎల్.బి.నగర్, ముషీరాబాద్, గోషా మహల్ నియోజకవర్గాల పరిధిలో నిర్మించనున్న టవర్స్ లోని ఇండ్ల కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులను ఈ నెల 10 వ తేదీ వరకు సమర్పించవచ్చునీ, ఈ నియోజకవర్గాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగాలడిగితే దిమాగీ నక్సల్స్ అంటారా?

- ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా
- 12 ఏళ్ల మోడీ పాలనలో యువతకు దక్కిందేమిటని ప్రశ్నిస్తున్న జెన్ జీని భయపెట్టలేరు
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- యాదగిరిగుట్టలో ఏఐవైఎఫ్ మహాసభలు ప్రారంభం
- భారీ యువజన ప్రదర్శన, బహిరంగ సభలో పాల్గొన్న ఏఐవైఎఫ్ శ్రేణులు

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, ఆంధ్రప్రభ: దేశానికి భవిష్యత్తుగా చెప్పుకునే యువతకు ఉద్యోగాలు, నాణ్యమైన విద్య, సామాజిక భద్రత కల్పించడంలో 12సంవత్సరాలుగా విఫలమైన మోదీ ప్రభుత్వం ఇప్పుడు ప్రశ్నించే యువతనే దిమాగీ నక్సల్స్‌గా ముద్ర వేయడం ద్వారా తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ అధ్యక్షులు రోషన్ కుమార్ సిన్హా ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్ 3వ రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలోని లక్ష్మీ నర్సింహా ఫంక్షన్ హాల్ నుండి బస్టాండ్ వరకు జెండాలు చేతబూని, విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై పోరాడుదామని, ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలు చేస్తూ భారీ ఎత్తున యువజన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం బహిరంగ సభలో ముఖ్య అతిథులు ఆసీనులైనారు, బహిరంగసభలో ఏఐవైఎఫ్ యాదాద్రి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ స్వాగతం పలకగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ బహిరంగ సభకు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులు రోషన్ కుమార్ సిన్హా మాట్లాడుతూ... 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉద్యోగాలు, అభివృద్ధి, అచ్చే దిన్ పేరుతో యువతలో ఆశలు రేకెత్తించిన కేంద్ర ప్రభుత్వం, 12ఏళ్ల తర్వాత కూడా కోట్లాది యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పేపర్ లీకులు, నియామకాల్లో జాప్యం, ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ వంటి సమస్యలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయన్నారు. ఉద్యోగం కావాలని అడిగే యువకుడు దిమాగీ నక్సల్ కాదు, పేపర్ లీక్ ఎందుకు? అని ప్రశ్నించే విద్యార్థి దేశద్రోహి కాదు, నా భవిష్యత్తు ఏమిటి? అని నిలదీసే జెన్-జీని అణచివేయలేరన్నారు. యువత ప్రశ్నిస్తే దేశం బలహీనపడదని, ప్రజాస్వామ్యం బలపడుతుందన్నారు. అదేవిధంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... నిరుద్యోగం వ్యక్తిగత సమస్య కాదని, అది ప్రభుత్వ విధానాల ఫలితంగా ఏర్పడిన సామాజిక సమస్య అని గుర్తించి యువత సంఘటితం కావాలని ఏఐవైఎఫ్ పిలుపునిస్తుందన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగ హక్కు కమిటీలు ఏర్పాటు చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని, ప్రతి శాఖకు ఖాళీల భర్తీకి కాలపరిమితితో కూడిన ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో సర్టిఫికెట్లు కాదు, స్కిల్‌కు తగిన ఉద్యోగాలు కావాలన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ.. 56 అంగుళాల ఛాతీతో 12 సంవత్సరాలుగా విశ్వగురువు అని విర్రవీగిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కసారిగా విద్యార్థులు, యువత పోరాటానికి దిగివచ్చారని ఇది 60కోట్ల యువత ఆక్రందన పోరాటం ఉద్యమ విజయమన్నారు. ఈ బహిరంగ సభలో ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుఖ్జిందర్ మహేశ్వరి, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నానబాల రామకృష్ణ లింగం రవి, తీర్పారీ వెంకటేశ్వర్లు, కునుకుంట్ల శంకర్, టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, యుగంధర్, చేపూరి కొండల్, సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బొలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోద శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, ఉప్పల ముత్యాలు, కుసుమని హరిచంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి నహీం, ఆఫీస్ బేరర్స్ బద్దుల శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, బెల్లి శ్రీకాంత్, సుద్దాల సాయికుమార్, సునీల్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి కౌన్సిలర్ బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య, బంగారు, గోపగాని రాజు, ప్రణయ్, కంబాల వెంకటేష్‌ఈ, యువజన ప్రదర్శన, బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలాల నుండి వేలాది మంది యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

పండ్లతోటల సాగు విస్తరణకు సమగ్ర కార్యాచరణ

- రైతుల ఆదాయం పెంపే లక్ష్యం..
- అనుకూల ప్రాంతాల గుర్తింపునకు సీఎస్ ఆదేశం

హైదరాబాద్,ఆంధ్రప్రభ:రైతులకు అధిక ఆదాయం అందించే కూరగాయలు, పండ్ల తోటలు, తృణధాన్యాలు, ప్రత్యామ్నాయ పంటల సాగును రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. పంటల సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి, సాగు విస్తీర్ణం పెంపుతో పాటు రైతుల కు సాంకేతిక, ఆర్థిక, మార్కెటింగ్ సహకారం అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో కూరగాయలు, పండ్లతోటలు, ప్రత్యామ్నా య పంటల సాగు ప్రోత్సాహంపై సీఎస్ సంజయ్ జాజు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రైతుల ఆదాయాన్ని పెంచే పంటల వైపు సాగును మళ్లించేందుకు అవసరమైన ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించు కోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కూరగాయలు, పండ్లతోటలు, ప్రత్యామ్నాయ పంటల్లో డ్రిప్ ఇరిగేషన్‌ను విస్తృతంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించే సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రైతులకు అవసర మైన సాంకేతిక సహకారం, ఆర్థిక వనరులు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు నాబార్డ్‌తో పాటు సంబంధిత సంస్థలు, ఏజెన్సీల సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించు కోవాలని అధికారులకు సూచించారు. సాగు విస్తరణతో పాటు పంటలకు మార్కెట్ లభించేలా ముం దస్తు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. వ్యవ సాయ, ఉద్యానవన శాఖలు,వ్యవ సాయ, వెటర్నరీ విశ్వ విద్యాలయాలు సమన్వయంతో పనిచేసి రైతులకు మెరుగైన సాంకేతిక మార్గదర్శ కత్వం అందిం చాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమా వేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయ వర్సిటీ వీసీ ప్రొ. అల్దాస్ జానయ్య, వెటర్నరీ వర్సిటీ వీసీ ప్రొ. ఎం. జ్ఞాన ప్రకాష్, ఉద్యాన వర్సిటీ వీసీ డా. దండా రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 17 మంది డీఎస్పీల బదిలీ

హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైం బ్యూరో: తెలంగాణ రాష్ట్రంలో 17 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సిఫారసుల మేరకు ఈ బదిలీలు, పోస్టింగ్స్ తక్షణం అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈక్రమంలో డీఎస్పీగా వెయిటింగ్‌లో ఉన్న కె.బాలకృష్ణారెడ్డిని మల్కాజిగిరి సైబర్ క్రైమ్స్ ఏసీపీగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏసీపీ ఎస్.జి. శివశంకర్‌ను బదిలీ చేసి డీజీపీ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే ఎస్.కె.అబ్దుల్ రహమాన్‌ను జయశంకర్ భూపాలపల్లి డీసీఆర్బీ ఫంక్షనల్ వర్టికల్స్ డీఎస్పీగా, ఏ.రవి కుమార్‌ను జగిత్యాల డీసీఆర్బీ ఫంక్షనల్ వర్టికల్స్ డీఎస్పీగా నియమించారు. బి. నందిరామ్ నాయక్‌ను హైదరాబాద్‌లోని డీజీపీ కంట్రోల్ రూమ్ డీఎస్పీగా, బి.సోమ్‌నారాయణ్ సింగ్‌ను టీజీపీఏలో డీఎస్పీగా, జె.వెంకటేశ్వర్‌రావును మెదక్ డీసీఆర్బీ ఫంక్షనల్ వర్టికల్స్ డీఎస్పీగా నియమించారు. అదేవిధంగా బి.కిషన్ కుమార్‌కు హైదరాబాద్ సెక్రటేరియట్ సెక్యూరిటీ ఏసీపీగా, ఎల్. రమేశ్ కుమార్‌కు హైదరాబాద్ సీటీసీ ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు. బదిలీ అయిన అధికారులను సంబంధిత యూనిట్ అధికారులు వెంటనే రిలీవ్ చేసి, కొత్త పోస్టింగ్‌లలో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని డీజీపీ కార్యాలయం ఆదేశించింది.

రేపటి ఉద్యోగ మహాధర్నాకు మేం దూరం

తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ:రాష్ట్రంలోని 5 లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ఎజెండాలో చేర్చకుండా ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల జేఏసీ జేఏసీ ఈ నెల 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్-మహా ధర్నాకు దూరంగా ఉండాలని తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. తమ సమస్యలను ప్రస్తావించని కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎందుకు పాల్గొనాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ పులి లక్ష్మయ్య మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ కార్పొరేషన్లు, సంస్థలు, సొసైటీలు తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో 5 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఏళ్ల తరబడి సేవలందిస్తున్నారని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తక్కువ వేతనాలు, ఏజెన్సీల పెత్తనం, ఉద్యోగ భద్రత లేకపోవడం, జీతాల చెల్లింపుల్లో జాప్యం, సామాజిక భద్రతా ప్రయోజనాల కొరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నెల 10న తెలంగాణ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్ల జేఏసీ తలపెట్టిన మహాధర్నాలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అంశాలకు సంబంధించిన సమస్యలు ప్రస్తావించకపోవడం బాధాకరం అన్నారు.

ఏసీబీ వలలో సబ్‌రిజిస్ట్రార్

నారాయణపేట, ఆంధ్రప్రభ:ఇంటి రిజిస్ట్రేషన్ కోసం లంచం డిమాండ్ చేసిన నారాయణపేట జిల్లా సబ్ రిజిస్ట్రార్ లగిశెట్టి వెంకటస్వామి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మంగళవారం నారాయణపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రూ.30 వేల లంచం తీసుకుంటుండగా మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలోని అధికారులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు.